ప్రచురణార్హమైన

# భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము

## క్రిమినల్ అప్పీలు అధికార పరిధి

## క్రిమినల్ అప్పీల్ సంఖ్య 1890/2014

**బి.ఎస్. హరి, కమాండెంట్ ...అప్పీలుదారు**

**వర్సెస్**

**యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు ...ప్రతివాదులు**

**1వ ప్రతివాది: యూనియన్ ఆఫ్ ఇండియా, హోం మంత్రిత్వ శాఖ**

**2వ ప్రతివాది: డైరెక్టర్ జనరల్, బోర్డర్ సెక్యూరిటీ దళం**

**3వ ప్రతివాది: శ్రీ టి.కొర్రెయా**

## తీర్పు

**అహ్ సనుద్దీన్ అమానుల్లాహ్, న్యాయమూర్తి**

1. కక్షిదారుల తరపు న్యాయవాదుల వాదనలు విన్నాము.

2. చండీఘడ్ లోని పంజాబ్ మరియు హర్యానా ఉన్నత న్యాయస్థానం (ఇకపై ఉన్నత న్యాయస్థానంగా పిలవబడును) ప్రస్తుత అప్పీలుదారు (రిట్ దరఖాస్తుదారుడు) దాఖలు చేసిన క్రిమినల్ రిట్ దరఖాస్తు సంఖ్య 03/1997 ను కొట్టివేస్తూ తేదీ 19-02-2010 న ఇచ్చిన తీర్పు

(2010 ఎస్ సి సి ఆన్ లైన్ పి మరియు హెచ్ 2558) కు వ్యతిరేకంగా ప్రస్తుత అప్పీలు దాఖలు చేయబడింది. ఉత్తర్వు తేదీ 29-08-2014 ద్వారా అనుమతి మంజూరు చేయబడినది.

వాస్తవ పట్టకం (ప్రిజం)

3. అప్పీలుదారు 09-02-1964 న భారత సైన్యంలో చేరారు. తను 04-06-1969 న సరిహద్దు భద్రత దళంలో (ఇకపై 'దళం' గా సూచించబడును) అసిస్టెంట్ కమాండెంట్ గా తీసుకోబడ్డారు. ఆ తర్వాత అతను దళం లో కమాండెంట్ గా పదోన్నతి పొందాడు. మరియు కమాండెంట్ ర్యాంకు లో సెలెక్షన్ గ్రేడ్ ను పొందాడు. సుమారు 30 సంవత్సరాల పాటు ఆకళంకిత సేవలందించినందుకు, 1994 లో గౌరవనీయులైన భారత రాష్ట్రపతి ద్వారా పోలీస్ మెడల్ తో సహా పలు పతకాలుకూడ పొందారు. తరువాత అతను పంజాబ్ లోని మండోట్ లో ప్రధాన కార్యాలయం గల 1956 బెటాలియన్ (బి.ఎన్.)(బి.ఎస్.ఎఫ్) కమాండెంట్ గా పంజాబ్ కు బదిలీ చేయబడ్డాడు

4. తేది 05-04-1995 న స్థానిక పోలీసులు శోధనలు జరిపారు మరియు నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ చట్టం , 1985 (ఇకపై ఎన్.డి.పి.ఎస్ చట్టంగా వ్యవహరిస్తారు) లోని 9-ఏ నిబంధన ద్వారా నిషేదించబడిన 'ఎసిటిక్ ఎన్ హైడ్రైడ్' కలిగిన కొన్ని డబ్బాలు పాకిస్తాన్ సరిహద్దుకు ఆనుకుని ఉన్న పాకిస్తాన్ భూభాగంలోని భారతీయ వ్యక్తుల పొలాలలో ఉన్నట్లు పేర్కొన్నారు. దీనిపై ఆదేరోజు పంజాబ్ లోని ఫిరోజ్ పూర్ పోలీసు స్టేషన్ లో ప్రథమ సమాచార నివేదిక సంఖ్య 92, తేదీ 05-04-1995న పోలీసులు నమోదు చేసి లఖ్యందర్ సింగ్ మరియు సుర్జీత్ సింగ్ అలియాస్ పహల్వాన్ అనే ఇద్దరు వ్యక్తులను నిందితులుగా వారిని స్మగ్లర్ లుగా చూపించారు.

5. తేది 07-04-1995 న అప్పీలుదారుని చార్జ్ అప్పగించి , ఎస్.టి.సి. దళం ఖార్కన్ కు తరలి వెళ్లాలని ఆదేశించారు , అక్కడ అతన్ని నిర్బంధం(అరెస్ట్) చేశారు. ఏదేమైనప్పటికి , అప్పీలుదారు ఇంటిని వెతకటంవల్ల నేరారోపణలు చేయదగిన ఎటువంటి ఆధారాలు లభించలేదు.

6. తేది 9-4-1995 న ఈ సంఘటనకు సంబంధించి , శ్రీ వి.కె.శర్మ నేత్రత్వంలోని ఒక వ్యక్తి సిబ్బంది (ఒన్ మన్ స్టాఫ్) న్యాయస్థానం విచారణకు ఆదేశించింది. ఆ విచారణలో , నిషేధిత పదార్థాలు దొరికిన స్థలానికి మరియు ఆ పరిసర ప్రాంతాలకు సంబంధించి వాస్తవ మరియి భౌతిక అధికారం కలిగివున్న ఇన్స్పెక్టర్ డిదార్ సింగ్ , తను అప్పీలుదారు ఆదేశానుసారం ఆ సంఘటనలో పాల్గొన్నట్లు ప్రకటించాడు.

7. విచారణ నివేదిక ఆధారంగా , అప్పీలుదారుకు సరిహద్దు భద్రతా దళాల చట్టం , 1968 లోని నిబంధన లు 40 మరియు 46 (ఇకపై బిఎస్ ఎఫ్ చట్టంగా సూచిస్తారు) క్రింద 04-07-1995 తేదీన నిందారోపణ పత్రం జారీ చేయబడింది. అయితే పైన పేర్కొన్న ఆరోపణలు తొలగించ బడ్డాయి.

8. ఆ తర్వాత అప్పీలుదారు 31-08-1995న పదవీ విరమణ పొందారు. 31 సంవత్సరాలు 6నెలలు మరియు 22 రోజుల పాటు దళంలో సేవలందించారు.

9. తేది 20-10-1995 న అప్పీలుదారునికి మూడు అభియాగాలతో కూడిన తాజా నిందారోపణ పత్రం అందించ బడినది. ఎన్.డి.పి.ఎస్. చట్టంలోని నిబంధన 25 కి విరుద్దంగా చేసిన పౌర నేరానికి బి.ఎస్.ఎఫ్. చట్టంలోని నిబంధన 46 కింద రెండు అభియోగాలు మరియు బి.ఎస్.ఎఫ్. చట్టంలోని నిబంధన 40 కింద ఒక ఆరోపణ విధించబడింది. అప్పీలుదారుని పై విచారణ 30-10-1995 న జనరల్ సెక్యూరిటీ దళం (సాధారణ భద్రతా దళం) న్యాయస్థానంను ఏర్పాటు చేయడం ద్వారా ప్రారంభమైంది (ఇకపై 'జిఎస్ ఎఫ్ సి' గా సూచించబడును)

10. అప్పీలుదారు, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 ప్రకారం (ఇకపై 'రాజ్యాంగం' గా సూచించబడును) జిఎస్ ఎఫ్ సి అధికార పరిధిని ప్రశ్నిస్తూ దాఖలు చేసిన తన దరఖాస్తును తిరిస్కరించినందుకు 1995 లో రిట్ దరఖాస్తు నంబరు 16008/1995 ను ఉన్నత న్యాయస్థానంలో దాఖలు చేశాడు. తేది 18-01-1996 నా సదరు రిట్ దరఖాస్తు కొట్టివేయబడినది.

11. ఇంతలో ది.05-04-1995 నాటి ప్రధమ సమాచార నివేదిక నంబరు 92 లో స్మగ్లర్ గా ఆరోపించబడిన ఒక నిందితుడు (సుర్జిత్సింగ్ అలియాస్ పహిల్వాన్) క్రిమినల్ మిస్లేనియస్ దరఖాస్తు నంబరు 10562-ఏంమ్. ద్వారా తనపై ఉన్న ప్రధమ సమాచార నివేదిక రద్దు కోసం ఉన్నత న్యాయస్థానంను ఆశ్రయించారు. అతని వాదన ఏమనగా , నేరం జరిగిన రోజున సుర్జీత్ సింగ్ అలియాస్ పహిల్వాన్, కేంద్ర చరసాల, అమృత్సర్ లో ఉంచబడ్డాడు. కావున నేరంలో పాల్గొనలేదు. ఈ దరఖాస్తు 01-11-1996 నాటి ఉత్తర్వు ప్రకారం అనుమతించబడింది.

12. ది.10-04-1996 న జిఎస్ ఎఫ్ సి తన తీర్పును వెలువరించింది. అప్పీలుదారు మొదటి అభియోగానికి దోషి కాదని, రెండవ మరియు మూడవ అభియోగాలకు దోషి అని నిర్ధారించింది. దీనికి గాను అతనికి 10 సంత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.లక్ష జరిమానా విధించారు. అతనిని సర్వీసునుంచి తొలగించింది. ఈ విషయాన్ని నిర్ధారణ అధికారులు ధృవీకరించారు.

13.   అతని నేరారోపణ మరియు శిక్షకు వ్యతిరేకంగా చట్టబద్ధమైన దరఖాస్తు తేది 15-05-1996 న అప్పీలుదారుచే దాఖలు చేయబడినది. సంబంధిత అధికారి దీనిని నిర్ణయించ నందున , అప్పీలుదారు సివిల్ రిట్ దరఖాస్తు నంబరు 13020/1996 ప్రకారం ఉన్నత న్యాయస్థానంను ఆశ్రయించారు. ఇది 28-08-1996 నాటి ఉత్తర్వు ద్వారా పరిష్కరించ బడింది. చట్టబద్ధమైన దరఖాస్తును రెండు నెలల వ్యవధిలో పరిష్కరించాల్సిందిగా ప్రతివాది అథారిటీని(అధికారం) ఆదేశించింది.

14.   దాని ప్రకారం, ప్రతివాది అథారిటీ తేది 02-11-1996 న అప్పీలుదారు యొక్క చట్టబద్ధమైన దరఖాస్తును తిరస్కరించింది. ఈ క్రమంలో అప్పీలుదారు తన విచారణను మరియు దానిలోని ఉత్తర్వును రద్దు చేయడానికి మరియు అప్పీలుదారుకు పెన్షనరీ మరియు ఇతర ప్రయోజనాలను విడుదల చేయడానికి ఆదేశాలను కూడా కోరాడు.

15.   తేది 19-09-1997 (1997 ఎస్ సిసి ఆన్ లైన్ పి మరియు హెచ్ 1176) న అప్పీలుదారుకు ఉన్నత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది మరియు అతను 19-09-1997 నుండి 19-02-2010 వరకు బెయిల్ పై ఉన్నాడు.

16.   ఈ లోగా సహ నిందితుడు, అనగా లఖ్వీందర్ సింగ్ ను ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో విచారణ న్యాయస్థానం విడుదల చేసింది.

17.   తేది 19-02-2010 న క్రిమినల్ రిట్ దరఖాస్తు సంఖ్య 3/1997 ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఇది ఈ అప్పీలుకు ఆధారమైన తీర్పు.

**అప్పీలుదారు విన్నపాలు**

18.   అప్పీలుదారు తరపు న్యాయవాది సమర్పించినదాని ప్రకారం , ఆరోపణ నంబరు 1 కి సంబంధించినంతవరకు, అంటే 9/10 మార్చి , 1995 మధ్య రాత్రి 40 లీటర్ల ఆసిటిక్ ఆన్ హైడ్రాడ్ కలిగి వున్న 30 జెర్రికన్ లను లఖ్వీందర్ సింగ్ అధీనంలో వున్న బిఒపి బ్యారెక్ లోని సరిహద్దు ఫెన్సింగ్ గేట్ నంబరు 205 ద్వారా భారతదేశం నుండి పాకిస్తాన్ కు తీసుకెళ్లడానికి లఖ్వీందర్ సింగ్ ని తీయడానికి ఉద్దేశపూర్వకంగా అనుమతించినట్లు నిర్ధారణ కాలేదు.

19.   ఏది ఏమైనప్పటికీ , అప్పీలుదారు తరపు న్యాయవాది ఆరోపణ నెంబరు 2 సమర్పించిన ప్రకారం తేదీ(లు) ఏప్రిల్ 4/5న , 1995 అయినప్పటికీ , ఇద్దరు స్మగ్లర్లు 40 లీటర్ల 44 జెర్రీకన్ లను

తీయడానికి ఉద్దేశపూర్వకంగా అనుతించారని , అతని నియంత్రణలో ఉన్న బి.ఓ.పి. బ్యారక్ యొక్క బోర్డర్ ఫెన్సింగ్ గేట్ నంబరు 205 నుండి భారతదేశంనుండి పాకిస్తాన్ కు ఎసిటిక్ ఆన్ హైడ్రాడ్ జిఎసె ఎఫ్ సి ద్వారా నిరూపించబడింది, అనేది అసంబద్ధ కారణం, ఎందుకంటే నిందితులలో ఒకరైన సుర్జిత్ సింగ్ అలియాస్ పహిల్వాన్ ను పేర్కొన్న తేదీల(లో) అమృత్ సర్ లోని క కేంద్ర చెరసాలలో ఉంచిన కారణంగా అతనిపై ప్రధమ సమాచార నివేదికను రద్దు చేయడం ద్వారా ఉన్నత న్యాయస్థానం అతనికి ఉపశమనం కలిగించింది. ఇతర సహ నిందితుడు లఖ్వీందర్ సింగ్ ను కూడా ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో విచారణ న్యాయస్థానం స్వయంగా విడుదల చేసింది. కాబట్టి న్యాయవాది ప్రకారం ఇద్దరు వ్యక్తులు, జెర్రికన్ లను తమను విడిచిపెట్టి తీసికెళ్ళినట్లు పేర్కొన్నారు. దీని ఆధారంగా అప్పీలుదారుపై కేసు స్వయంచాలకంగా విఫలమవుతుంది. ఆరోపణ నెం.3 కు సంబంధించి నంతవరకు, నవంబర్, 1994 మరియు ఏప్రిల్ , 1995 మధ్య మండోట్ లో కమాండెంట్ గా 67 వ బెటాలియన్ లో పని చేసిన సమయంలో దళం యొక్క మంచి క్రమాన్ని మరియు క్రమశిక్షణకు విఘాతం కలిగించే విధంగా అతని విభాగంలోని సుబేదార్ దీదార్ సింగ్ ను భారతదేశం నుండి నిషిద్ధ పదార్థాన్ని అక్రమంగా రవాణా చేయడానికి తప్పుగా ప్రభావితం చేయడం. ఆ విషయాన్ని పేర్కొన్న దిదార్ సింగ్ ప్రకటన అస్పష్టంగా ఉన్నందువలన నిరూపించ బడలేదు (ఎందుకనగా అతని సబార్డినేట్ మరియు చెప్పబడిన కార్యకలాపం జరిగినట్లు ఆరోపించబడిన ప్రాంతంయొక్క వాస్తవ ఇంచార్జి) స్పష్టంగా, స్పష్టమైన మరియు తీవ్రమైన పరిణామాలనుంచి తనను తను రక్షించుకోవడానికి ఒక నివేదన చేశాడు. దీనిపై నిజమైన ఆందోళన ఉన్నందున , అప్పీలుదారు యొక్క పై అధికారుల సూచన మేరకు ఇది జరిగి ఉండవచ్చని న్యాయవాది పేర్కున్నారు. ఇదివరకు ఎన్.డి.పి.ఎస్. చట్టం కింద టి.ఎస్.ఎఫ్.సి. నేరాలను విచారించడాన్ని బి.ఎస్.ఎఫ్.చట్టం ఊహించనందున, అప్పీలుదారుపై అనవసరమైన విధంగా విచారణను ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం నుండి అవసరమైన అనుమతిని కూడా పొందలేదు. కాబట్టి విచారణ చెల్లదని వాదించారు మరియు ఎన్.డి.పి.ఎస్. చట్టంలోని నిబంధన 59(3) ప్రకారం , బి.ఎస్.ఎఫ్. నియమములు , 1969 లోని నియమము 102 (ఇకపై 'నియమాలు' అని సూచిస్తారు). నిందితుడు దోషిగా తేలిన అన్ని నేరాలకు సంబంధించి ఒక శిక్ష మాత్రమే విధించ బడుతుందని వాదించబడింది. అయితే ప్రస్తుత కేసులో మూడు శిక్షలు విధించబడ్డాయి. కాబట్టి ఇది బి.ఎస్.ఎఫ్. చట్టంలోని నిబంధన 48 లో చదివిన నియమాలలోని 102 వ నియమానికి విరుద్ధంగా ఉందన్నారు.

20. అప్పీలుదారు ప్రశ్నార్థకమైన నిందారోపణ పత్రం దాఖలుకు ముందే , తేది 31-08-1995 న పదవీ విరమణ చేసినందున సర్వీస్ నుండి తొలగింపు శిక్ష కూడా చట్ట విరుద్ధమని , అందువల్ల సర్వీస్

నుంచి తొలగించే శిక్ష ఏదీ ఉండదని న్యాయవాది విన్నవించారు. నియమం 166 స్పష్టంగా చెప్పినది ఏమంటే, తొలగింపు శిక్ష , అటువంటి శిక్షను ప్రకటించే తేదీనుండి లేదా ప్రకటన సమయంలో పేర్కొన్న ఏదైనా తదుపరి తేదీనుండి అమల్లోకే వస్తుందని నిర్దేశిస్తుంది. ప్రస్తుత సందర్భంలో ఇది అప్పీలుదారు పదవీ విరమణ చేసిన చాలా కాలం తర్వాత ప్రకటించ బడింది. అదేవిధంగా తేది 04-07-1995 నాటి మొదటి నిందారోపణ పత్రం స్పష్టంగా తగినంత సాక్ష్యం లేనందున విరమించ బడినందున , అప్పీలుదారుని నియమములు 59(1)(ఐ ) ప్రకారం విడుదల చేయవలసి ఉంటుంది మరియు అందువల్ల 20-10-1995 నాటి రెండవ నిందారోపణ పత్రం చట్ట విరుద్ధం అని వాదించబడింది. ఎందుకంటే నిబంధనల యొక్క విఐఐఐ అధ్యాయం రెండవ నిందారోపణ పత్రం జారీ చేసే అధికారం ఇవ్వలేదు. బి.ఎస్.ఎఫ్. యొక్క చట్టం మరియు నిబంధనల ప్రకారం నిందారోపణ పత్రం యొక్క సవరణ మార్పులు మరియు తొలగింపులు అనుమతించ బడుతాయి కానీ, పూర్తిగా కొత్త నిందారోపణ పత్రం దాఖలుకు అవకాశం లేదు. కానీ ప్రస్తుత కేసులో, అదనపు డి.ఐ.జి. చే పూర్తిగా కొత్త నిందారోపణ పత్రం జారీ చేయబడినది. ఇది రెండవ విచారణకు సమానం , ఇది బి.ఎస్.ఎఫ్.చట్టంలోని 75 వ నిబంధన కింద నిషేదించబడినది.

21. అప్పీలుదారు పెన్షన్ , గ్రాట్యుటీ మరియు ఇతర ప్రయోజనాలను నిలిపి వేసే అంశములో విన్నవించబడినదేమనగా ఇప్పటికీ 31-08-1995 న అప్పీలుదారు పదవీ విరమణ పొందినందువలన, దానిని నిలుపుదల చేసే అధికారం దళం కు లేదని మరియు అటువంటి అహంకారపూరిత మరియు ఏకపక్ష చర్య కారణంగా , అప్పీలుదారు ఇపుడు దాదాపు 82 సంవత్సరముల వయస్సు మరియు దాదాపు 28 సంవత్సరముల క్రితం పదవీ విరమణ పొంది , చాలా పేద ఆర్థిక పరిస్థితిలో ఉన్నాడు. మరియు తన రోజువారీ అవసరాలు మరియు వైద్య ఖర్చులకు ఎటువంటి మార్గము లేకుండా తనను తను పోషించుకో లేక పోతున్నాడు.

22. నిబంధన 48(1) (కె ) మరియు 48(1)( l) కింద నిర్దిష్ట ఉత్తర్వు లేకుండా , పదవీ విరమణ చేసిన తరువాత, బి.ఎస్.ఎఫ్. చట్టం లేదా నియమాలు ఏ పదవీవిరమణ అయిన వ్యక్తి పెన్షన్, గ్రాట్యుటీ, లీవ్ ఎంక్యాష్మెంట్ మరియు ఇతర బకాయిలు /ప్తయోజనాలను నిలుపుదల చేసే అధికారం లేదని అయితే ప్రస్తుత సందర్భంలో అటువంటి ఉత్తర్వు ఏదీ జారీ కాలేదని న్యాయవాది సమర్పించారు. అలా కాకపోయినా పెన్షన్ ను నిలిపివేయడం అనేది సెం ట్రల్ సివిల్ సర్వీసెస్ (పెన్షన్) నియమాలు , 1972 (ఇకపై 'పెన్షన్ నియమాలు ' గా సూచిస్తారు) యొక్క నియమం 9 ని ఉల్లంఘించడమేనని , గౌరవ భారత రాష్ట్రపతి మాత్రమే పెన్షన్ ను నిలిపి వేయగలరని వాదించబడింది.

23. తన వాదనలకు మద్దతుగా న్యాయవాది ఈ న్యాయస్థానం " ***జార్ఖండ్ రాష్ట్రం వర్సెస్ జితేంద్ర కుమార్ శ్రీవాత్సవ" (2013 12 ఎస్ సిసి 210)*** లో వెలువరించిన తీర్పుపై ఆధారపడ్డాడు. సంబంధిత పేరా నెం.16 ను ఉటంకిస్తూ చట్ట అధికారం లేకుండా ఒక వ్యక్తి యొక్క పెన్షన్ ను నిలుపుదల చేయడం భారత రాజ్యాంగంలోని నిబంధన 300ఎ కు విరుద్ధమన్నారు. ***వీణా పాండే వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2022) 2 ఎస్ సిసి 379*** లోని 10వ పేరాను ఉటంకిస్తూ పెన్షన్ అనేది ఒక ఉద్యోగి దీర్ఘకాలం సేవలందించినందుకు గానూ వాయిదా వేసి ఇచ్చే నష్ట పరిహారం అని విన్నవించారు. ఉద్యోగి తన సేవా సమయంలో కష్ట పడి సంపాదించుకున్న సహజమైన ఆస్తిగా పెన్షన్ను అభివర్ణించిన విషయాన్ని ప్రస్తావించారు. అప్పీలుదారు తన పెన్షన్ మరియు ఇతర ప్రయోజనాలను విడుదల చేయాలని , లేదంటే వాటిని నిలుపుదల చేస్తున్నట్లు జారీ చేసిన ఉత్తర్వులని అందించాలని విన్నవిస్తూ వివిధ అధికారులకు అందించిన విన్నపాలను మేము గమనించాము. ఈ విన్నపాలు ఈ కేసును త్వరగా వినాలనే దరఖాస్తు క్రిమినల్ ఏం.పి.నెం. 74756/2021 , 16-17 పేజీలలో జత చేయ బడ్డాయి,.

24. అసెటిక్ ఎన్హైడ్రైడ్ విషయానికి వస్తే , ఇది మత్తు మందు సైకోట్రోపిక్ పదార్థం కాదని , ఎన్ డిపిఎస్ చట్టంలోని నిబంధన 9ఎ ప్రకారం నియంత్రిత పదార్ధం మాత్రమేనని, ఎన్ డిపిఎస్ చట్టంలోని నిబంధన 25 ఎ ప్రకారం శిక్షార్హ మైనది అనికూడా పేర్కొన్నారు.

25. సంక్షిప్తంగా చెప్పాలంటే, బిఎస్ ఎఫ్ చట్టం మరియు నియమాల యొక్క ఇతర చట్టబద్ధమైన నిబంధనల ఉల్లంఘనలు కూడా జరిగాయని మరియు విచారణ సమయంలో సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా లేవని అప్పీలుదారు తరపు న్యాయవాది పేర్కొన్నారు.

## ప్రతివాదుల విన్నపాలు

26. ప్రతివిరుద్ధంగా, ప్రతివాదుల తరపు సీనియర్ న్యాయవాది సవాలు చేయబడిన తీర్పుకు మద్దతు ఇచ్చారు. అప్పీలుదారుపై ఎన్ డిపిఎస్ చట్టం కింద అభియోగాలు మోపబడినందున , బిఎస్ ఎఫ్ చట్టంలోని నిబంధన 40 మరియు 46 కింద మరియు ఎన్ డిపిఎస్ చట్టంలోని నిబంధన 25తో చదవబడి నందున విడివిడిగా విచారించడంలో ఎటువంటి తప్పు/వైకల్యం లేదని పేర్కొన్నారు.

27. సుబేదార్ దీదార్ సింగ్ ను జిఎసె ఎఫ్ సి విచారించి దోషిగా నిర్ధారించి , పెన్షన్ కోసం పదేళ్ళ సర్వీస్ ను రద్దు చేసి తీవ్రంగా మందలించాలని కోరడం జరిగిందని , ఉప ఎన్.కే.సత్వాల్ ను జి.ఎస్.ఎఫ్.సి. విచారించి ఆయని పదవిని లాన్స్ నాయక్ (ఎల్/ఎన్.కే) స్థాయికి తగ్గించబడిందని

మరియు కానిస్టేబుల్ కేశవ్ సింగ్ ను జి.ఎఫ్.ఎస్.సి. విచారించి దళం అదుపులో 45 రోజులపాటు కఠిన కారాగార శిక్ష విధించ బడిందని విన్నవించారు. ఇద్దరు ఉద్దేశించిన స్మగ్లర్ లు నేరంనుంచి బయటపడటాన్ని అప్పీలుదారు తన ప్రయోజనం కోసం ఉపయోగించుకోలేదని, ఎందుకంటే స్మగ్లర్లపై నిషిద్ధ పదార్థాన్ని స్వాధీన పర్చుకున్న ప్రదేశంలో ఉంచిన నేరం మోపారని , కానీ అప్పీలుదారుపై ఎన్.డి.పి.ఎస్. చట్టంలోని 25 వ నిబంధన కింద నేరం మోపబడింది. దళం సిబ్బంది నిర్వహించే గేట్ల గుండా కాకుండా , అప్పీలుదారు యొక్క మొత్తం నియంత్రణలో ఉన్న ప్రాంతం వెలుపల నిషిద్ధ వస్తువులను అప్పీలుదారు ప్రమేయం లేకుండా పాకిస్థాన్ వైపుకు తీసుకెళ్లడం సాధ్యం కాదని పేర్కొన్నారు. అంతే కాకుండా సుర్జీత్ సింగ్ అలియాస్ పహిల్వాన్ , సంఘటన జరిగిన తేదీన చరసాలలో అతని నిర్బంధాన్ని రుజువు చేయగలిగినందున , సంబంధిత ప్రధమ సమాచార నివేదికను రద్దు చేయడం ద్వారా అతనికి ఉపశమనం లభించిందని పేర్కొన్నారు.

28. అప్పీలుదారుకు అందిన రహస్య సమాచారం మేరకు , దళం అధికారుల సహాయంతో ఇద్దరు స్మగ్లర్లు అంతర్జాతీయ సరిహద్దుల దగ్గర ఎసిటిక్ ఎన్ హైడ్రేడ్ కు చెందిన జెర్రికాన్ లను ఉంచారని మరియు పేర్కొన్న ఇదరు వ్యక్తులు నాయకత్వం వహించారని న్యాయవాది సమర్పించారు. దీనివల్ల నేరస్థులు, వారి కదలికలకు సహాయం చేయడంలో అప్పీలుదారు మరియు దళం యొక్క ఇతర అధికారులు /సిబ్బంది పాత్ర స్పష్టంగా నిర్ధారించ బడింది. అప్పీలుదారు అధీనంలో ఈ ప్రాంతం మొత్తం ఉన్నదని కావున ఇంతకు ముందు వివరించిన సంఘటనలకు బాధ్యుడని పేర్కొన్నారు.

29. పెన్షన్, గ్రాట్యుటీ మరియు ఇతర పదవీ విరమణ ప్రయోజనాలను నిలిపివేసే ప్రశ్నపై వివరణ యిస్తూ అప్పీలుదారుకు జిపిఎఫ్ మరియు సిజ ఇఐఎస్ చెల్లించినట్లు ప్రతివాదుల తరపు న్యాయవాది పేర్కొన్నారు. అంతే కాకుండా, పెన్షన్ నియమాలు లోని 69వ నియమము ప్రకారం అతనికి తాత్కాలిక పెన్షన్ కూడా చెల్లించబడిందని బార్ లో పేర్కొనబడింది మరియు ఆ తర్వాత మాత్రమే పెన్షన్ నియమాలు లోని నియమము 24 ని ఆశ్రయించి సేవ నుండి తొలగించడం అనేది గత సేవలను కోల్పోవడం కూడా కాబట్టి తత్కాలిక పెన్షన్ కూడా రద్దు చేయబడిందని పేర్కొన్నారు.

**విశ్లేషణ, తార్కికం మరియు ముగింపు**

30. రికార్డ్స్ లో ఉన్న మెటీరియల్ లను పరిశీలించి , సంబంధిత న్యాయపరమైన తీర్పులను సర్వే చేసిన తర్వాత, మొత్తం పరిశీలనలో, ఈ న్యాయస్థానం, ఉన్నత న్యాయస్థానం సింగిల్ బెంచ్ తీసుకున్న అభిప్రాయాన్ని సమర్ధించ లేక పోయింది.

31. అప్పీలుదారు తరపు న్యాయవాది చెప్పినదాని ప్రకారం ప్రక్రియ మరియు/లేదా విచారణలోని విధానపరమైన లోపాలను ఉద్దేశపూర్వకంగా పరిగణనలోకి తీసుకొన బడలేదు. దానిపై ఎటువంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయకుండా మేము యోగ్యతలపై జోక్యం చేసుకుంటున్నందున మరింత సముచితమైన కేసులో తీర్పుకోసం చట్టంలోని ఆ ప్రశ్న (ల) ను తెరిచి ఉంచుతాము.

32. *కౌన్సిల్ ఆఫ్ సివిల్ సర్వీస్ యూనియన్ లు వర్సెస్ మినిస్టర్ ఫర్ ది సివిల్ సర్వీస్ [1984] 3 డ బ్ల్యు ఎల్ ఆర్ 1174 (హెచ్ ఎల్), లార్డ్ డిప్లక్*ద్వారా హౌస్ ఆఫ్ లార్డ్స్ మాట్లాడుతూ ఇలా పేర్కొంది.

"న్యాయపరమైన సమీక్ష ఈ రోజు ఒక దశకు అభివృద్ధి చెందిందని నేను భావిస్తున్నాను , అభివృద్ధి జరిగిన దశల గురించి ఎలాంటి విశ్లేషణను పునరుద్ఘాటించకుండా , న్యాయ సమీక్ష ద్వారా పరిపాలన చర్య నియంత్రణకు లోబడి ఉండే కారణాలను మూడు అంశాల కింద సౌకర్యవంతంగా వర్గీకరించవచ్చు. నేను మొదటి అంశాన్ని 'చట్ట విరుద్ధం' రెండవది 'అహేతుకత' మరియు మూడవది 'విధానపరమైన అనుచేతం' అని పిలుస్తాను. సందర్భాను సారంగా తదుపరి అభివృద్ధికి కాలక్రమేణా మరిన్ని కారణాలను జోడించ లేమని చెప్పలేము. యూరోపియన్ ఎకనామిక్ కమ్యూనిటీలోని మా తోటి సభ్యులలో అనేకమందియొక్క పరిపాలన చట్టంలో గుర్తించబడిన 'అనుపాతత' సూత్రాన్ని భవిష్యత్తులో స్వీకరించడం గురించి నేను ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకున్నాను"

(ప్రాముఖ్యత అంధించబడింది)

33. *"భగత్ రామ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ హిమాచల్ ప్రదేశ్" (1983) 2 ఎస్ సిసి 442* లో ఇలా అభిప్రాయం వెలిబుచ్చబడింది.

15. విధించిన జరిమానా (పెనాల్టీ) దుష్ప్రవర్తన యొక్క తీవ్రతకు అనుగుణంగా వుండాలి మరియు దుష్ప్రవర్త న యొక్క తీవ్రతకు అసమానంగా విధించిన జరిమానా (పెనాల్టీ) ఏదైనా రాజ్యాంగంలోని 14వ అధికరణను ఉల్లంఘించడం అవుతుందనడం కూడా అంతే నిజం.

(ప్రాముఖ్యత అందించబడింది)

34. *రంజిత్ ఠాకూర్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1987) 4 ఎస్ సిసి 611* కేసులో ఈ న్యాయస్థానం అందులోని పరిస్థితుల ఆధారంగా, పేరా సంఖ్య 27 లో ఇలా వ్యాఖ్యా నించింది.

"శిక్ష చాలా అసమానంగా ఉంది , జోక్యంకోసం పిలుపునిస్తుంది మరియు జోక్యాన్ని సమర్థిస్తుంది. న్యాయ సమీక్షలో ఇది సరిదిద్ద కుండా ఉండేందుకు అనుతించ బడదు"

35. ***ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ వర్సెస్ ఎస్.ఎన్.రాజ్ కుమార్ (2018) 6 ఎస్ సిసి 410*** కేసులో ఈ న్యాయస్థానం ఇలా బహిర్గతం చేసింది.

"20. *అడ్మినిస్ట్రేటివ్ ల పరిధిలో "అనుపాతత" అనేది న్యాయస్థానం ప్రక్రియ, పద్ధతి లేదా పద్ధతికి సంబంధించిన ఒక సూత్రం, దీనిలో నిర్ణయం తీసుకునే వ్యక్తి తన ప్రాధాన్యతలను నిర్ణయించుకుని ఒక ముగింపుకు చేరుకున్నాడు ' లేదా నిర్ణయానికి వచ్చాడు. నిర్ణయం తీసుకోవడం యొక్క సారాంశం, కేసులో గల కారకాలు మరియు పరిశీలనలను సాపేక్ష ప్రాముఖ్యతను ఆపాదించడంలో ఉంటుంది. దామాషా సిద్ధాంతం ఆ విధంగా తన చర్య యొక్క నిజమైన స్వభావాన్ని దృష్టిలో ఉంచుతుంది. అనుమతించదగిన ప్రాధాన్యతల నియమాన్ని వివరించడం* ***[యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ జి.గణ యుతం (1997) 7 ఎస్ సిసి 463. 1997ఎస్ సి సి (ఎల్ మరియు ఎస్) 1806] డి స్మిత్ [జ్యుడీషియల్ రివ్యూ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ యాక్షన్ (1995), పేరా 13.085, పిపి 601-605***; *ఇది కూడా చూడండి, వేడ్: అడ్మినిస్ట్రేటివ్ లా (2009), పిపి 157-158, 306-308]* *కూడా "అనుపాతంలో" "బ్యాలెన్సింగ్ టెస్ట్" మరియు "నెసెసిటీ టెస్ట్" ఉంటుంది. "బ్యాలెన్సింగ్ టెస్ట్" అధిక భారమైన జరిమానాలు లేదా హక్కులు లేదా అశక్తుల ఉల్లంఘన మరియు సంబంధిత పరిశీలనల యొక్క స్పష్టమైన అసమతుల్యత యొక్క పరిశీలనను అనుమతిస్తుంది"*

(ప్రాముఖ్యత అందించబడింది)

36. యూనియన్ యొక్క సాయుధ దళాలలో పారామిలటరీ బలగాలతో సహా, అత్యంత క్రమశిక్షణ, కమాండ్ యొక్క ఐక్యత మొదలైన వాటిని తప్పనిసరి అని మేము పూర్తిగా గుర్తించాము. దామాషా సిద్ధాంతం ఇప్పటికీ ప్రాముఖ్యతను కలిగి వుందని పేర్కొంది.

37. అప్పీలుదారుకు వ్యతిరేకంగా ప్రత్యక్ష మరియు స్పష్టమైన సాక్ష్యం లేనపుడు, అప్పీలుదారు యొక్క నేరాన్ని జిఎసె ఎఫ్ సినిర్ధారించినప్పటికీ, విధించిన శిక్ష చాలా కఠినంగా వుంది. అప్పీలుదారు మొదటిసారి అపరాధిగా ఉన్నాడు గానీ వృత్తిరీత్యా నేరస్థుడు కాదని గమనించాలి. వాదనలో, ఆరోపణలలో కొంత నిజం వుందని పరిగణించినప్పటికీ, మా దృక్కోణంలో విధించిన శిక్ష అసమానమైనది.

38. ఇక్కడ దామాషా విషయంలో ఆత్మ పరిశీలన చేసుకోవడానికి ఈ న్యాయస్థానంను ప్రోత్సహించిన మరో అంశం ఏమిటంటే, అప్పీలుదారు దేశానికి 31 ½ సంవత్సరాలకు పైగా నిందలు లేదా కళంకం లేకుండా సేవలు అందించాడు, మరియు గౌరవనీయులు భారత రాష్ట్రపతి

మెడల్ తో సహా పలు అవార్డులను అందుకున్నారు. అప్పీలుదారుయొక్క ట్రాక్ రికార్డు ప్రశ్నించడానికి వీలులేనది.

39. *జితేంద్ర కుమార్ శ్రీ వాస్తవ* ( *పైన పేర్కొనబడిన* ) మరియు *వీణా పాండే* ( *పైన పేర్కొనబడిన* ) కేసులలో పేర్కొన్న ప్రతిపాదనలతో ఎలాంటి వైరుధ్యం లేదు. ***డి.యస్. నకారా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1983) 1 ఎస్ సిసి 305***లో చట్టంయొక్క స్థిరమైన స్థితిని మళ్ళీ పేర్కొనవలసిన అవసరం వుంది '*వెస్ట్ బెంగాల్ రాష్ట్రం వెర్సెస్ హరీష్ సి. బెనర్జీ (2006) 7 ఎస్ సిసి 651* ' మరియు '***డాక్టర్ హీరాలాల్ వెర్సెస్ బీహార్ రాష్ట్రం (2020) 4 ఎస్ సిసి 346***విస్మరించబడినవి. ఈ న్యాయస్థానం ఒక వ్యక్తికి పెన్షన్ ను తీసివేయడం సాధ్యంకాదని స్థిరమైన అభిప్రాయాన్ని తీసుకుంది.

40. విషయాలు అలా మాత్రమే ఉంటే , మేము విషయాన్ని తిరిగి జిఎస్ ఎఫ్ సి కి పంపడాన్ని పరిగణించి ఉండవచ్చు కానీ, గడచిన సుదీర్ఘ కాలం, అప్పీలుదారు వయస్సు మరియు సాక్ష్యాధారమైన అంశంలో మేము క్రింద చెప్పబడిన విధంగా కనుగొన్నందున, మేము ఆ చర్యను అనుసరించడం లేదు.

41. ఆరోపించిన నేరంపై , వాదనకు తావులేని మరియు వివాద రహితమైన వాస్తవం ఏమిటంటే , అప్పీలుదారు జెర్రికాన్ లను ఇండియా వైపునుండి పాకిస్తాన్ వైపుకు తరలించారని ఆరోపించబడిన ప్రాంతంతో సహా పెద్ద విస్తీర్ణంలో పనిచేసే దళానికి నాయకత్వం వహిస్తున్నారు.
ఏదేమైనప్పటికీ, ఆ ప్రాంతం యొక్క వాస్తవ నిర్వహణ దళంలోని ఆధీన సిబ్బందిచే నిర్వహించ బడుతుందనేది కూడ వివాదాస్పదంగా లేదు. ప్రస్తుత సందర్భంలో , సబార్డినేట్ సిబ్బందిని దోషులుగా నిర్ధారించారు. ఇది వారి క్రియాశీల ప్రమేయాన్ని సూచిస్తుంది. ఆ ప్రదేశంలో పనిచేసే వ్యక్తులుగా వారి పర్యవేక్షణలో ఎలాంటి నేరాలు / దోషాలు / ప్రశ్నార్ధక సంఘటనలు జరగకుండా చూసుకోవడం వారి ప్రాధమిక బాధ్యత. అంతే కాకుండా, అప్పీలుదారుకు వ్యతిరేకంగా ప్రత్యక్ష సాక్ష్యం లేదు.

42. దృష్టాంతపరంగా , పోలీసు సూపరింటెండెంట్ అధికార పరిధిలో నేరం జరిగినపుడు మరియు దానినుండి వెలువడే క్రిమినల్ ప్రొసీడింగ్ లలో , కొంతమంది పోలీసు సిబ్బందిని దోషులుగా పరిగణించి, ఆ తర్వాత నేరస్తులుగా పరిగణించబడే పరిస్థితిని వివరించడం ఆ సందర్భం కాదు అటువంటి చర్యలు లేదా లోపాలను బట్టి కేసు మరియు శాఖపరమైన ప్రొసీడింగ్ లు , పేర్కొన్న పోలీసు సూపరింటెండెంట్ కు వ్యతిరేకంగా తెరవబడతాయి. ఎందుకంటే అటువంటి సంఘటన అతని మొత్తం పర్యవేక్షణ మరియు నియంత్రణలో జరిగింది. ఇది అపరాధాన్ని స్థాపించే విపరీతమైన

మెటీరియల్ లేనపుడు విధి మరియు లేదా చురుకైన అనుసరణ యొక్క విరమణ సూత్రం యొక్క తీవ్ర మరియు అసంబద్ధ మైన పొడిగింపుగా ఉంటుంది.

43. అప్పీలుదారు కమాండెంట్ గా ఉన్నందున , అటువంటి సంఘటనను నిరోధించే బాధ్యత/కర్తవ్యం లేదని భావించ రాదని , అయితే అతనిని ఆ నేరానికి సంబంధించి క్రియాశీల భాగస్వామిగా మరియు/లేదా ఫెసిలిటేటర్ గా పేర్కొనేంత వరకు దానిని సాగ దీయటం అనేది పూర్తిగా అన్యాయ మైనదని ఈ న్యాయస్థానం బోధించ దలచుకుంది. ప్రస్తుత వాస్తవిక మాతృకకు సంబంధించి అటువంటి నేరం పూర్తిగా అన్యాయమైనది. ముఖ్యంగా , సుబేదార్ దీదార్ సింగ్ యొక్క ప్రకటన బలంమీద మాత్రమే. అతను ఈ సంఘటనలో తన ప్రమేయన్ని అంగీకరించాడని చెప్పబడింది. అయితే ఇది అప్పీలుదారు యొక్క ప్రోత్సాహం మరియు ఆదేశాను సారం అని జోడించ బడింది. అప్పీలుదారుడు శిక్షకు లోబడి ఉన్నాడు.

44. ***మహమ్మద్ జామీలుదిన్ నాసిర్ వర్సెస్ వెస్ట్ బెంగాల్ రాష్ట్రం (2014) 7 ఎస్ సిసి 443*** లో సాక్ష్యాదారాల చట్టం, 1872 లోనినిబంధన 10 మరియు 30 లను పరిశీలిస్తూ ఇలా చెప్పబడింది:

*"144. పై నిబంధనల ప్రకారం , <u>నిబంధన 10 మరియు 30 యొక్క ఉద్దేశాలను పరిశీలించినపుడు అప్పీలుదారు నాసీర్ యొక్క ఒప్పుకోలు నివేదిక యొక్క ఔచిత్యం , సమర్థత మరియు విశ్వసనీయత సాక్ష్యాధారాల చట్టం ప్రకారం , సహ నిందితుడి ఒప్పుకోలు దానియొక్క సాక్ష్యాధారవిలువపై ఒప్పుకోలు చేసిన వ్యక్తిని కాకుండా ఇతరులను దోషిగా నిర్ధారించడానికి వాస్తవిక సాక్ష్యంగా పరిగణించబడేదని పేర్కొనవలసి ఉంటుంది. ఏది ఏమైనప్పటికి ఈ న్యాయస్థానం యొక్క అనేక నిర్ణయాలలో ఇది బాగా నిర్ణయించ బడినది మరియు పునరుద్ఘాటించబడింది మరియు రికార్డ్ లో ఉన్న ఇతర సాక్ష్యాల పరిశీలన ఆధారంగా మరియు అటువంటి సాక్ష్యం ప్రాసిక్యూషన్ కేసుకు తగినంతగా మద్దతునిస్తే మరియు దానికి మరింత మద్దతు అవసరమైతే , సహ నిందితుడి యొక్క ఒప్పుకోలుపై ఆధారపడవచ్చు.</u> మరో మాటలో చెప్పాలంటే కుట్ర ఆధారంగా నేరం మోపబడిన వ్యక్తుల మధ్య కచేరీ మరియు సంబంధం ఉందని సహేతుకంగా నమ్మడానికి తగిన ఆధారాలు ఉంటే , వారు ఒకరికొకరు అపరిచితు లైనప్పటికీ మరియు ఉమ్మడి కృషితో వారు చేసిన అటువంటి చర్యలలో వారు పోషించిన అసలు పాత్రగురించి తెలియక పోయినప్పటికీ అది అసంభవం. సాక్ష్యాధారాల చట్టంలోని నిబంధన 30 లోకి వెళ్ళినట్లయితే ఒకటికంటే ఎక్కువ వ్యక్తులను ఉమ్మడిగా విచారిస్తున్నపుడు మరియు అలాంటి వ్యక్తులలో ఒకరు చేసిన ఒప్పుకోలు ప్రధాన నిందితుని మరియు సహ నిందితులను ప్రభావితం చేస్తుందని కనుగొనబడింది మరియు అది తగినంతగా రుజువు చేయబడింది ,*

*న్యాయస్థానం పైన పేర్కొన్న ప్రతిపాదన నుండి ఇతర వ్యక్తులకు వ్యతిరేకంగా మరియు అలాంటి ఒప్పుకోలు చేసిన వ్యక్తికి వ్యతిరేకంగా అటువంటి ఒప్పుకోలును పరిగణనలోకి తీసుకోవచ్చు. **నట్వర్లాల్ సకర్లాల్ మోడి వర్సెస్ బాంబే రాష్ట్రం [(1963) 65** లోని ఈ న్యాయస్థానం నిర్ణయాలను మేము ప్రస్తావించవచ్చు. **బామ్ ఎల్ ఆర్ 660 (ఎస్ సి )] మరియు ప్రభుత్వం (ఎన్ సిటి ఆఫ్ ఢిల్లీ) వర్సెస్ జస్పాల్ సింగ్ [(2003) 10 ఎస్ సిసి 5 మరియు 6: 2004 ఎస్ సిసి (క్రిమినల్) 933]"***

(ప్రాముఖ్యత అందించబడింది)

45. ఇంతకుముందు నొక్కి చెప్పినట్లుగా , అప్పీలుదారుతో సహ నిందితుడైన సుబేదార్ దీదార్ సింగ్ నివేదిక మినహా అప్పీలుదారుపై ఎటువంటి మెటీరియల్ లేదు. అందువల్ల , సెటెరిస్ పరిబస్(ఇతర అంసాలన్నీ సమానంగా ఉన్నపుడు) , అప్పీలుదారుపై నేరారోపణ లేదా అతని అపరాధాన్ని సూచించే ఇతర అంశాలు లేకుండా , ఈ సందర్భంలో ఒక వ్యక్తియొక్క ప్రకటన మాత్రమే అతనిని దోషిగా నిర్ధారించడానికి దారితీయకూడదు.

46. సంబంధిత సమయంలో , అప్పీలుదారు ఇంటిని శోధించటం వలన ఎటువంటి నేరారోపణ పాత్రలు /కథనాలు లభ్యం కాలేదని ఈ న్యాయస్థానం దృషిలో ఉంది. అటువంటి అలభ్యతవల్ల అప్పీలుదారు స్పష్టంగా ప్రయోజనాన్ని పొందుతాడు.

47. సాక్ష్యాధారాల లోపంపై లేవనెత్తిన అభ్యర్ధనను పరిగణనలోకి తీసుకోవడానికి నిరాకరిస్తూ , ఈ అప్పీలుకు ఆధారమైన తీర్పులోని 13 (19వ) పెరాలో ఏక సభ్య న్యాయస్థానం ఇలా వ్యాఖ్యానించింది:

" *గౌరవనీయమైన అత్యున్నత న్యాయస్థానంతో సహ వివిధ న్యాయస్థానాలు నిలకడగా చెప్పినట్లుగా సాక్ష్యాధారాల సారాంశం ఆధారంగా భద్రతా దళం న్యాయస్థానం ఇచ్చిన తీర్పు రిట్ న్యాయస్థానం పరిధికి మించినది."*

48. లేవనెత్తిన సమస్య(ల) యొక్క తీవ్రయను పరిగణనలోకి తీసుకుంటే , ఉన్నత న్యాయస్థానం తిరిస్కరించ లేదు. ***నవాబ్ షెకావత్ అలీ ఖాన్ వెర్సెస్ నవాబ్ ఇందాద్ జా బహదూర్ (2009) 5 ఎస్ సిసి 162***లో ఈ న్యాయస్థానం ఇలా వ్యాఖ్యానించింది:

" *భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 మరియు 227 ప్రకారం ఉన్నత న్యాయస్థానం అప్పీలు లేదా రివిజన్ దరఖాస్తు లేదా రిట్ దరఖాస్తు ను స్వీకరించే అధికార పరిధిని కలిగివుంటే ఇచ్చిన సందర్భంలో ఇతర షరతులకు లోబడి స్వాభావిక అధికారాన్ని ఉపయోగించి*

*పునర్విమర్శ దరఖాస్తును లేదా రిట్ పిటిషన్ను అప్పీలుగా లేదా దానికి విరుద్ధంగా లేదా వైసా వర్సా కూడా మార్చవచ్చు. నిస్సందేహంగా అయితే చెప్పబడిన విషయంకోసం, అటువంటి అధికార పరిధిని అమలు చేయడానికి తగిన కేసును రూపొందించాలి.*

(ప్రాముఖ్యత అందించబడింది)

49. పైన పేర్కొన్న చట్ట ప్రకటనలో గౌరవప్రదంగా ఏకీభవించి , ఆర్టికల్ 226 మరియు/లేదా 227 ప్రకారం , ఉత్తమ న్యాయస్థానంలు తమ విచక్షణాధికారాన్ని ఉపయోగించాలని మేము పునరుద్ఘాటిస్తున్నాము. "***సూర్యదేవ్ రాయ్ వెర్సెస్ రాంచందర్ రాయ్ (2003) 6 ఎస్ సిసి 675*** లో ఉటంకించినట్లుగా "అది పూర్తిగా న్యాయపరమైన సూత్రాల ఆధారంగా సుసంపన్నమైన న్యాయపరమైన అనుభవం ఉన్న న్యాయమూర్తి యొక్క ఆచరణాత్మక జ్ఞానం ద్వారా" మరియు ఈ మార్గదర్శక సూత్రం ఇప్పటికీ ఈ చట్టాన్ని నియంత్రిస్తుంది , మరియు ***"రాధేశ్యామ్ వెర్సెస్ చబ్బినాథ్ (2015) 5 ఎస్ సిసి 423*** కేసులో త్రిసభ్య న్యాయస్థానం ***" సూర్యదేవ్ రాయ్*** (*పైన పేర్కొనబడినది*) లోని దిగువ నిబంధనలను పాక్షికంగా అధిగమించారు.

*"29.1 సివిల్ న్యాయస్థానం యొక్క న్యాయపరమైన ఆదేశాలు రాజ్యాంగంలోని 226 ప్రకారం రిట్ అధికార పరిధికి అనుకూలంగా లేవు.*

*29.2 ఆర్టికల్ 227 ప్రకారం అధికార పరిధి , ఆర్టికల్ 226 కింద ఉన్న అధికార పరిధికి భిన్నంగా ఉంటుంది.*

*29.3 **సూర్యదేవ్ రాయ్ (సూర్య దేవ్ రాయ్ వర్సెస్ రాంచందర్ రాయ్) (2003) 6 ఎస్ సిసి 675*** ) *లో విరుద్ధమైన అభిప్రాయం అధిక మించబడింది.*

50. రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 అనేది అన్యాయాన్ని పరిష్క రించడానికి సహాయం చేస్తుంది మరియు అటువంటి అధికారాన్ని ఉపయోగించడంపై ఏదైనా పరిమితి ఉంటే అది స్వయంచాలకంగా మాత్రమే విధించ బడుతుంది. ఇతర తీర్పులతో పాటు '***ఎ.వి.వెంకటేశ్వరన్ వెర్సెస్ రాంచంద్ శోభరాజ్ వధ్వనీ (1962) 1 ఎస్ సిఆర్ 573"*** మరియు " ***ఉత్తర ప్రదేశ్ స్టేట్ సుగర్ కార్పొరేషన్ లిమిటెడ్ వెర్సెస్ కమల్ స్వరూప్ టాండన్ (2008) 2 ఎస్ సిసి 41'*** కేసుల ద్వారా లాభ దాయకమైన సూచనలను అంధించవచ్చు. ఉన్నత న్యాయస్థానంలు , రాజ్యాంగ పథకం ప్రకారం , పౌరుల

హక్కులను పరిరక్షించడానికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేయగల సామర్థ్యాన్ని కలిగి వుంటాయి. సరిగ్గా ఈ కారణంగానే, ఈ న్యాయస్థానం ***"క్రిబ్డ్, క్యాబిండ్ మరియు కన్ఫైండ్"*** [గౌరవనీయుడు జె.భగవతి నిర్దేశించిన పదాన్ని అరువుగా తీసుకోవడానికి ఎలాంటి స్ట్రయిట్ జాకెట్ సూత్రాలను ఎప్పుడూ నిర్దేశించలేదు (అప్పటిలాగే) ***ఇ పి.రోయప్ప వెర్సెస్ తమిళనాడు రాష్ట్రం ఎ ఐ ఆర్ 1974 ఎస్ సి 555]*** రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 226 లేదా 227 ప్రకారం అసాధారణ అధికారాలు. నవాబ్ షఖాపత్– అలీఖాన్ ( *పైన చెప్పబడింది* ) తీర్పుకు లోబడి ఈ కేసు ఉన్నత న్యాయస్థానం పరిశీలనకు సరిపోయే కేసు, అది వాస్తవమైన ఫీల్డ్ ను నావిగేట్ చేయడంలో పాల్గొననపుదు.

51. పైన పేర్కొన్న కారణాలవల్ల ఈ క్రిమినల్ అప్పీలు విజయవంతమైంది మరియు అనుమతించబడింది. పర్యవసానంగా (ఎ) అప్పీలుకు ఆధారమైన తీర్పు రద్దు చేయబడింది మరియు దానిలోని తీర్పు పక్కన పెట్టబడింది , మరియు (బి) తేది 10-04-1996 నాటి జిఎసె ఎఫ్ సి విధించిన నేరారోపణ మరియు శిక్ష కూడా పక్కన పెట్టబడింది. అప్పీలుదారు తన పదవీవిరమణ చేసిన తేదీనుండి ఇప్పటివరకు పూర్తి పదవీ విరమణ ప్రయోజనాలకు అర్హుడు. ఇప్పటికే చెల్లించన మొత్తం ఏదైనా ఉంటే సర్దుబాటు చేసిన తర్వాత అతనికి చెల్లించాల్సిన అన్ని చెల్లింపులు ప్రాసెస్ చేయబడతాయి మరియు ఈ రోజునుండి పన్నెండు వారాలలోపు చెల్లించ బడతాయి

52. ఖర్చులు సులభతరం చేయబడ్డాయి.

## అదనపు మార్గదర్శకాలు

53. పేపర్ బుక్ లో జత చేయబడిన అప్పీలుకు ఆధారమైన తీర్పు , ధృవీకరించ బడిన నఖలు ఉన్నత న్యాయస్థానం నుండి పొందవచ్చు. అయితే, ఇందులో పెరావారీగా సంఖ్యలు ఇవ్వబడలేదు.

54. ‘***శకుంతల శుక్ల వెర్సెస్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం' 2021 ఎస్ సిసి ఆన్ లైన్ ఎస్ సి 672***లో ఈ న్యాయస్థానం ఈ సందర్భంగా గమనించింది.

*"35. తీర్పు పొందికగా, క్రమబద్ధంగా మరియు తార్కికంగా చెప్పబడాలి / వ్రాయబడాలి'*

55. అదే విధంగా ***'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెర్సెస్ అజయ్ కుమార్ సూద్' 2022 SCC ఆన్ లైన్ SC 1067***లో ఈ న్యాయస్థానం ఇలా అభిప్రాయపడింది.

21. *ఇది సూచనల సౌలభ్యాన్ని అనుమతిస్తుంది మరియు నిర్మాణాన్ని మెరుగు పరుస్తుంది. తీర్పులు చదివే సౌలభ్యాన్ని మరియు అందుబాటు తనాన్ని మెరుగు పరుస్తుంది. కాబట్టి అన్ని తీర్పులకు పేరాగ్రాఫ్ సంఖ్యలను ఇవ్వడం ఉపయోగకరంగా ఉంటుంది. సుదీర్ఘమైన వివరణ విషయసూచిక చదువరికి సహాయ పడుతుంది*

(ప్రాముఖ్యత అందించబడింది)

56. అన్ని న్యాయస్థానంలు మరియు ట్రిబ్యునల్ లు అలవాటుగా అన్ని ఉత్తర్వులు మరియు తీర్పులలో వరుసగా పేరాగ్రాఫ్ సంఖ్యలను ఉంచడం, ఇంతకుముందు చెప్పినట్లుగా మంచిది.

57. అనుభవమున్న సెక్రెటరీ – జనరల్ ఈ తీర్పును గౌరవ ప్రధాన న్యాయమూర్తుల ముందు ఉంచడానికి పారాగ్రాఫింగ్ తో సహా తీర్పులు మరియు ఉత్తర్వులకోసం ఏకరీతి ఆకృతిని స్వీకరించడాన్ని పరిశీలించడానికి , ఈ తీర్పును అన్నీ ఉన్నత న్యాయస్థానంల రిజిస్ట్రార్ జనరల్ లకు పంపాలి. గౌరవ ప్రధాన న్యాయమూర్తులు తమ ఉన్నత న్యాయస్థానంలకు లోబడి వున్న న్యాయస్థానంలు మరియు ట్రిబ్యునల్ లను కూడా తదనుగుణంగా నిర్దేశించవచ్చు.

న్యాయమూర్తి

[కృష్ణ మురారి]

న్యాయమూర్తి

[అహ్ సనుద్దీన్ అమనుల్లా]

న్యూ ఢిల్లీ
ఏప్రిల్ 13,2023